




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
నవంబరు 15, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


### ఓడిపోయామని నిరాశ లేదు

## బలంగా తిరిగొస్తాం

ప్రతిపక్ష పాత్రను అద్భుతంగా పోషిస్తున్నాం: కేటీఆర్

ఎన్నికలో అక్రమాలపై చర్చ అవసరం..

బీఆర్ఎస్ కోసం పనిచేసిన వారందరికీ ధన్యవాదాలు



హైదరాబాద్: ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ తీసుకున్న స్థాయిని ప్రజలు గమనించారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం సాధిస్తామనే నమ్మకంతో ముందుకు వెళ్లినా చివరకు ఓటమి ఎదురైందని చెప్పారు. అయితే ఫలితంపై అసలు నిరుత్సాహం లేదని స్పష్టంగా ప్రకటించారు. ఎన్నికలో ఓటమి వచ్చినా మనసు దుఃఖపడాల్సిన అవసరం లేదని, మరింత శక్తివంతంగా తిరిగి ప్రజల ముందుకు వస్తామన్న ధైర్యం కేటీఆర్ వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడిన ఆయన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో వచ్చిన ఫలితాన్ని లోతుగా పరిశీలిస్తామని, జరిగిన అంశాలన్నింటిపై బాధ్యతతో ఆత్మపరిశీలన చేపడతామని వివరించారు. ప్రజా సమస్యలపై తమ పోరాటం ఇలాగే కొనసాగుతుందని తెలిపారు. కేటీఆర్ మాట్లాడుతూ– గత రెండు సంవత్సరాల నుండి బీఆర్ఎస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వంపై నిరంతరంగా గళమెత్తి పోరాటం చేస్తోందని గుర్తుచేశారు. లగచర్ల బాధితులు, హైడ్రా సమస్యలు, మూసీ నది పరిస్థితి, ఆరు గ్యారంటీల అమలు వంటి అనేక ముఖ్య అంశాలపై ప్రభుత్వం ముందు బలంగా నిలబడ్డామని చెప్పారు. తమపై చేసిన ఆరోపణలన్నింటినీ వాస్తవాలతో ఖండించామన్నారు. రాబోయే రోజుల్లో కూడా అదే స్థాయిలో ప్రజా సమస్యల కోసం ?వాలక్ష్యంగా పనిచేస్తామని వెల్లడించారు. ప్రజల మధ్య ఈ ప్రభుత్వంపై ఎక్కడ న్యాయం జరుగుతుందో చూపించడంలో విజయవంత మయ్యామని వ్యాఖ్యానించారు. కేసీఆర్ తరచూ చెప్పే మాట– "గెలుపోవాలి పార్టీ కాదు, గెలవాలి ప్రజలు" ను మరోసారి గుర్తుచేసిన కేటీఆర్, ప్రజాస్వామ్యంలో ఓటరు తీర్పు ఎల్లప్పుడూ అంతిమమని, దానిని గౌరవించడం తమ బాధ్యత అన్నారు. ఈ ఉప ఎన్నికలో జరిగిన అనేక అనుచిత కార్యకలాపాల గురించి కాంగ్రెస్ నెలరోజుల ముందే తెరలేపిందని ఆయన ఆరోపించారు. అధికార పార్టీ ఏ పనులు చేసింది, ఎంత వరకు నిబంధనలు ఉల్లంఘించింది అనే విషయాలు సమాజం ముందుకు

- మిగతా 2వ పేజీలో



## మరింత బాధ్యతగా పనిచేస్తాం

రాష్ట్ర రాజకీయాల్లో ఎవరి స్థానం ఏమిటో జూబ్లీహిల్స్ తీర్పే స్పష్టంచేసింది

మా పనితీరును చూసి ప్రజల నిర్ణయం.. మీడియా సమావేశంలో సీఎం రేవంత్

అభివృద్ధి - సంక్షేమాన్ని కొనసాగించాల్సిందిగా మాకు బాధ్యత

టీఆర్, హరీశ్‌రావు వైఖరిలో మార్పు రావాలి

క్రియాశీలకంగా లేని కేసీఆర్‌పై విమర్శలు అనవసరం

పూర్తి దృష్టి నగరాభివృద్ధిపైనే-హైదరాబాద్‌ను సమగ్రంగా తీర్చిదిద్దుతాం

17న కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ



### 17వ తేదీకి కేబినెట్ సమావేశం వాయిదా

15న జరగాల్సిన కేబినెట్ సమావేశం మరోసారి మార్చిన ప్రభుత్వం



### ఫలితాలు నిజంగా ఆశ్చర్యపరిచాయి

అందుకే మేం ఓడిపోయాం : రాహుల్ గాంధీ

ఎన్నికలు మొదటి నుంచి న్యాయంగా జరగలేదన్న రాహుల్

61 స్థానాల్లో పోటీ చేసి 6 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్

### కర్మ హిట్స్ బ్యాక్

జూబ్లీహిల్స్ ఫలితాల నేపథ్యంలో కవిత ఆసక్తికర ట్వీట్

ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు

24 వేలఓట్లతో ఓడిపోయిన బీఆర్ఎస్ అభ్యర్థి

చర్చనీయాంశంగా మారిన కవిత ట్వీట్






వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి జిల్లా రిపోర్టర్స్ బృందం

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఘనవిజయం

### మహేశ్వరంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

### ఆరు సంక్షేమ పథకాలే విజయానికి కారణం: దేపభాస్కర్‌రెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 : జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ సాధించిన అఖండ విజయం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని తుక్కుగూడ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కార్యాలయం వద్ద సంబరాలు అంబరాన్ని అంటాయి. కార్యకర్తలు, నాయకులు తో కలిసి పెద్ద ఎత్తున టపాసులు (బాణసంచా) పేల్చి, మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.ఈ ఘన విజయానికి ఏకైక కారణం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకులు (ఎల్ఓపీ) రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్య మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలు అని ఆయన స్పష్టం చేశారు. ఈ పథకాలపై ప్రజలకు ఉన్న విశ్వాసమే కాంగ్రెస్‌కు పట్టం కట్టిందని అన్నారు. పథకాలపై ప్రజలకు ఉన్న విశ్వాసమే కాంగ్రెస్‌కు పట్టం కట్టిందని అన్నారు.బిఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీలు కలిసి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, ఓటర్లు వాటిని తిప్పికొట్టారని, అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసే ఓటర్లు, కాంగ్రెస్ పార్టీని ఆదరించి, విజయాన్ని కట్టబెట్టారని దేప భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం ఖాయం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ శకం కొనసాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చిన్నారుల కన్నీళ్లను తుడిచిన కార్తీక్‌రెడ్డి

### అనాథలైన చిన్నారులకు 2,00,000 ఆర్థిక సహాయం



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 : చేవెళ్ల బస్సు ప్రమాదంలో తల్లిద ండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన ఇద్దరు చిన్నారుల కోసం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముందుకు వచ్చి ఉదారత చూపారు. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందప్ప, లక్ష్మీ దంపతులు అమానుష ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుమార్తెలైన భవానీ, శివలీల అనాథలయ్యారు. ఈ ఘటన వివరాలు "చేవెళ్ల న్యూస్" వాట్సాప్ గ్రూపులో చర్చకు రావడంతో చిన్నారుల పరిస్థితి అందరినీ కలిచి వేసి ంది. పరిస్థితిని తెలుసుకున్న కార్తీక్ రెడ్డి పిల్లల భవిష్యత్తు, చదువు, సంరక్షణ కోసం రూ. 2లక్షల ఆర్థిక సహాయం అందించారు. ఆయన చేసిన ఈ సేవా కార్యక్రమం గ్రూప్ సభ్యులతో పాటు స్థానిక ప్రజల ప్రశంసలను పొందుతోంది. ఇలాంటి మానవీయ స్పందన స మాజానికి ఆదర్శంగా నిలుస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. చిన్నారుల భవిష్యత్తుకై మరిం త మంది ముందుకు రావాలని "చేవెళ్ల న్యూస్" గ్రూప్ తరఫున పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. అదే సమయంలో వారి తరఫున కార్తీక్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మిర్యాలగూడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

### రూ. 60,160లు స్వాధీనం

### హైదరాబాద్ లో సబ్ రిజిస్ట్రార్ ఇంట్లో సోదాలు

### వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్

మిర్యాలగూడ నవంబర్ 14:( వార్త మిర్రర్) నల్గొండ జిల్లా మిర్యాలగూడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు శుక్రవారం సాయంత్రం ఆకస్మాత్తుగా సోదాలు చేశారు. ఏకకాలంలో హైదరాబాదులోని సబ్ రిజిస్ట్రార్ ఇంటిలో కూడా సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర మాట్లాడుతూ నల్గొండ జిల్లా మిర్యాలగూడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై అనేక ఫిర్యాదులు అందాయని ఆ మేరకు అకస్మాత్తుగా సోదాలు నిర్వహించామని చెప్పారు. సోదాల సమయంలో రికార్డులు, దస్తావేజులు స్వాధీన పరచు కున్నామన్నారు. తనిఖీల సమయంలో కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ తో పాటు ఆరుగురు సిబ్బంది ఉన్నారని వీరితో పాటు ఆరుగురు డాక్యుమెంట్ రైటర్లు మరో ఆరుగురు వారి అసి స్టెంట్లు ఉన్నారని చెప్పారు. కార్యాలయంలో ఓ మహిళ అనధికారికంగా విధులు నిర్వహి స్తుందని ఆమెకు ప్రతిరోజు రూ.500 చొప్పున అనధికారికంగా చెల్లిస్తున్నట్టు విచారణలో తేలినట్లు తెలిపారు. కార్యాలయంలో అనధికారికంగా ఉన్న, ఆధారాలు లేని రూ.60, 160లు నగదును సీజ్ చేశామని తెలిపారు. రిజిస్ట్రేషన్ అయిన 19 దస్తావేజులు క్లయింట్ కు ఇవ్వకుండా కార్యాలయంలోనే ఉంచుకున్నారన్నారు. కార్యాలయంలో 4 సీసీ కెమెరాలు ఉంటే కేవలం ఒకటే సీసీ కెమెరా పనిచేస్తుందని, మిగిలిన 3 సీసీ కెమెరాలు కావాలని ఉద్దేశపూర్వకంగానే డిస్కనెక్ట్ చేశారన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోదాలు చేపట్టామని, నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. సోదాల్లో ఇన్స్పెక్టర్లు వెంకటరావు, కిశన్ ఏసీబీ అధికారులున్నారు.

### జూబ్లీహిల్స్ ఓటర్లు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారు

### ::: మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య,అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సుస్థిర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలు మద్దతు తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించడం ద్వారా,తమ ప్రాంతంలో మెరుగైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆశించవచ్చని మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, పేర్కొన్నారు. నవీన్ యాదవ్ నాయకత్వంలో నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుతుందని, ప్రజల అవసరాలు తీరుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ విజయం కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనమని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

### మల్లపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

## బీఐఈ ప్రత్యేక అధికారి ఆకస్మిక సందర్శన



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 14 : బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ (బీఐఈ) ప్రత్యేక అధికారి శ్రీ వి. రమణ శుక్రవారం రోజు మల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన కళాశాల విద్యా ప్రగతిని సమీక్షించి, అవసరాలను అంచనా వేసి, అభివృద్ధి మార్గాలను చర్చించారు. ప్రతి తరగతి గదిని వ్యక్తిగతంగా సందర్శించి, అధ్యాపకులు, విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, పలు విలువైన సూచనలు చేశారు. ప్రత్యేకంగా ప్రాక్టికల్స్, యోగా, ఆటలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంత ముఖ్యమో వివరించి, వాటిని కళాశాలల్లో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ చర్యల ద్వారా విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించగలరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ, జూనియర్ లెక్చరర్లు, సిబ్బంది పాల్గొని ప్రభుత్వాదేశానుసారం విద్యాభివృద్ధికి తోడ్పడగలమని తమ అభిమతాన్ని వ్యక్తం చేశారు..



### జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు

### చౌటుప్పల్ లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు

చౌటుప్పల్ ప్రతినిధి ,నవంబర్ 14( వార్త మిర్రర్): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు చౌటుప్పల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు టపాకుల పేల్చిన కాంగ్రెస్ జెండాలను పట్టుకుని ఆనందోత్సవాలతో హర్షం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ నుమల రేవంత్ రెడ్డి నాయకత్వంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఆశీర్వదించి జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలు బానసంచాలు కాల్చుతు హర్షం ప్రకటించడం జరిగింది. ఇది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు చూపించిన ఆదరణ మద్దతుకు నిదర్శనమని అన్నారు.రెండు సంవత్సరాల కాలంలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు సన్నబియ్యం ఇందిరమ్మ ఇళ్ళు రైతులకు మద్దతు ధర మరియు 60 వేలు ఉద్యోగాలు, ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రజా ప్రభుత్వమని తెలియజేశారు.రానున్న అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మునుగోడు ఎన్నికలు ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మాజీ వైస్ ఎంపీపీ ఉబ్బు భద్రయ్య,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,మాజీ కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్ ,బాబా షరీఫ్,బొడిగే అరుణ బాలకృష్ణ గౌడ్, సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, షాదిఖాన చైర్మన్ ఎండి కరీం,మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, నాయకులు ఆవుల యేసు యాదవ్,పాక చిరంజీవి యాదవ్, జాల శ్రీకాంత్ యాదవ్,రాచకొండ భార్గవ్ బొంగు జంగయ్య గౌడ్ మార్కెట్ డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్ ,ఎండీ గౌస్ ఖాన్,నాయకులు చెరుకు లింగుస్వామి గౌడ్ బత్తుల విప్లవ గౌడ్,పెద్దగోని రమేష్ గౌడ్,అశ్విన్ గౌడ్, చెంచాల శ్రీనివాస్,అర్ధ వెంకటరెడ్డి,మలిగే మల్లేష్,కంచరకుంట్ల రాంరెడ్డి, పస్తాం గంగారాములు, బండమీది వెంకటేశం, మారగోని శేఖర్, బండమీద ఎల్లయ్య, మీసాల శ్రీకాంత్,నల్ల నరసింహ, బొమ్మిని సాయిరాం, మాదని గోపాల్,గోపనబోయిన మహేష్ ,బొంగు శ్రీను,వెంకటేష్,తొర్పునూరి రవి గౌడ్, ఎస్.కె చాంద్ పాషా, వర్కాల రాము, దొనకొండ కృష్ణ,పబ్బతి వెంకటేశం, ఎజాజ్ పాషా,ఆవుల రాజు ,ఆవుల గణేష్,కానుగు శేఖర్,యాదవ సంఘం నాయకులు చిలకల శ్రీనివాస్ యాదవ్, నల్ల పర్వతాలు యాదవ్,ఒంటెల రవి, యాదవ్,మస్తాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...



### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుతో బాలాపూర్ లో సంబరాలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 : జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవడంతో మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ లో స్వీట్లు పంచుకుని సంబరాలలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ గెలుపులో భాగస్వామ్య పైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు అలాగే ధన్యవాదాలు తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే ఎన్నికల్లో ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన పెయిడ్ సర్వేలను ప్రజల్లోకి పంపి అయోమాయానికి గురిచేసిన జూబ్లిహిల్స్ ప్రజలు స్పష్టమైన నిర్ణయాన్ని ఓటు రూపంలో చూపించారని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గుర్తించి తీర్పు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు తుళ్ల సునీత గౌడ్, నయన చారి, గిరి ముదిరాజ్, రాకేష్, అరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### బీసీలపై రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదు: డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : బీసీ లకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అవకాశంలో ఏ రాజకీయ పార్టీకి చిత్తశుద్ధి లేదని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ బిసి కుల సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు కు పార్లమెంట్ లో చర్చ జరిపి బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ దీక్షలో పాల్గొన్న డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ తెలంగాణ లో అన్ని రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్లు అమలు చేసే అంశం పై చర్చ లేవెదీయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు సహకారం అయ్యేవరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో జరిగిన ఈ దీక్షలో అరియాన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, శాసన మండలి ప్రతిపక్ష నాయకులు మధుసూదన చారి, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, గణేశా చారి, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, మణిమంజరి సగర, కనకాల శ్యాం కుర్మా, ఈడీగా శ్రీనివాస్ గౌడ్, బాగయ్య తదితరులు పాల్గొన్నారు.



### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో

## నవీన్ యాదవ్ గెలుపు

### బీసీల గెలుపు - బీసీ విద్యార్థి జేఏసీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 14....జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు - బీసీ ల 42 శాతం రిజర్వేషన్ సాధన గెలుపు గా భావిస్తున్నామని బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ కొమ్మనబోయిన సైదులు యాదవ్ పేర్కొన్నారు. సైదులు యాదవ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకొని సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ కొమ్మనబోయిన సైదులు యాదవ్ మాట్లాడుతూ బీసీ విద్యార్థుల తరుపున సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. ఉప ఎన్నికలలో నవీన్ యాదవ్ గెలుపు బీసీ ల గెలుపు గా భావిస్తూ బీసీల మేధావులు , బీసీ విద్యార్థులు, ప్రజలారా ఆలోచన చేయండన్నారు. రాబోయే కాలం బీసీ ల రాజ్యాధికారం గా మనం అందరు కలిసి ఐక్యం పోరాటం చేయాలని వారు తెలిపారు. బీసీ ల 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లో అన్ని అఖిల పక్షం రాజకీయ పార్టీ లను ఢిల్లీకి తీసుకుకెళ్లి కేంద్రం ప్రభుత్వం కి వినతిపత్రాలను సమర్పిస్తా మన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వం లోని ఇండియా కూటమి ఆధ్వర్యంలో డిసెంబర్ లో ప్రారంభం అయ్యే పార్లమెంట్ సమావేశాలలో బీసీ ల రిజర్వేషన్ బిల్లును కేంద్రం అమోదించే విదంగా 9 వ షెడ్యూల్ లో పెట్టాలని డిమాండ్ చేస్తూ తీర్మానం ప్రవేశం పెట్టాలి అని వారు కోరారు. తెలంగాణ లో ఉప ఎన్నికలలో నవీన్ యాదవ్ గెలుపు బీసీ ల ఆత్మ గౌరవ గెలుపు గా, బీసీ ల 42 శాతం రిజర్వేషన్ సాధనకు నాంది గా మేము భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ తెలంగాణ కన్వీనర్ డా. నందూరి నర్సింహా, కాంగ్రెస్ నాయకులు ఎర్ర స్వామి, ఎంఎస్ఎఫ్ విజయ్,బీసీ విద్యార్థి జేఏసీ అధ్యక్షులు చేరాల వంశీ, వంగూరి శివ, గౌతమ్, రాజు యాదవ్, కంబాలపల్లి మహేష్, చంద్రకాంత్, శివ,నగేష్,సాయి, శ్రీనివాస్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## నేటి బాలలే రేపటి పౌరులు ....కొండ విజయ్ కుమార్.....

చందానగర్ వార్త మిర్రర్ :

నేటి బాలలే రేపటి పౌరులని లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్, హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని చందానగర్ పిజెఆర్ స్టేడియంలో బాలల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా క్రీడల్లో రాణిస్తున్న పసువురు చిన్నారులకు టిఫిన్ బ్యాగ్ లతో పాటు క్రీడబాలలకు స్వీట్లు పంచిపెట్టారు. చిన్నారుల తమ జీవితంలో రాణించలంటే క్రమశిక్షణ ఏంతో అవసరమని కొండ విజయ్ కుమార్ తెలిపారు. చిన్నారులు క్రీడలతో దేహ దారుడ్యంతో పాటు క్రమశిక్షణ పోందవచ్చుని తెలిపారు: ఈ కార్యక్రమంలో పలు క్రీడ శిక్షకులతో పాటు చిన్నారుల తల్లితండ్రులు స్థానికులు పాల్గొన్నారు.



## శిల్పారామం లో ఘనంగా బాలల దినోత్సవం...

మాదాపూర్ వార్త మిర్రర్ :

మాదాపూర్ లో నీ శిల్పారామం లో బాలల దినోత్సవం సందర్భంగా శనివారం బాలకళాకారుతాలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగాయి. శ్రీమతి నల్లమోలు శ్రీలత శశిహాయ్ బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన లో సకల దేవతశ్లోకాలు , అలరిపు, పుష్పాంజలి , అంశాలను అధిత్రి, సంహిత, శ్రీనిక, అనన్య, రితిక మొదలైన వారు ప్రదర్శించారు. శ్రీమతి అర్చన మిశ్ర శిష్య బృందం చే కథక్ నృత్య ప్రదర్శనలో గురు వందన, గణేష్ వందన, తీన్తాల్ అంశాలను దృశ్య, నిత్య, ట్విషా, డివిష మొదలైన వారు ప్రదర్శించారు మరియు శ్రీమతి సాహితి అజ్జరపు శశిహ్యా బృందం భరతనాట్య ప్రదర్శనలో మూషిక వాహన, బ్రహ్మమొక్కటే, లాలీ శ్రీ క్రిష్ణయ్యా, మంగళం అంశాలను హంవీక, భవజ్ఞ, నిహారిక, తాన్విహ, చరిత, వర్ణిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## రోడ్డు పనుల నిర్లక్ష్యం - తృటిలో తప్పిన ప్రమాదం.

**కృష్ణవేణి హాస్పిటల్ మూలమలుపులో నిత్యం ప్రమాదాలే .!**

**ప్రజల అవస్థలను పట్టించుకోని- ప్రభుత్వ పాలకులు- ఆర్ అండ్ బి అధికారులు**

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్ డిపో రోడ్డు కు వెళ్లే దారి, నిత్యం వాహనాల రద్దీతో ఉండే ప్రాంతం కృష్ణవేణి హాస్పిటల్ మూలమలుపు వద్ద నిత్యం ప్రమాదాల మాలుపుగా మారింది, సర్వీస్ రోడ్డు పనుల్లో భాగంగా డిపో రోడ్డుకు వెళ్లే రోడ్డును బీట్ రోడ్డు వేయకుండా గత కొన్ని నెలలుగా నిర్లక్ష్యానికి వదిలేశారు, కంకర తేలడంతో టు వీలర్ వాహనదారులకు దారి నరకంగా మారింది, ఆ మూలమలుపులో 1డిపో 2 డిపో దారి కావడంతో అధికంగా బస్సులు రావడం, స్కూల్ బస్సులు, కోర్టుకు వచ్చే ఫోర్ వీలర్ వాహనాలు అధికంగా తిరిగే ప్రాంతం, ఆ మూలమలుపులో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అయినా ప్రభుత్వ పాలకులు, ఆర్ అండ్ బి అధికారులు ప్రజల అవస్థలను పట్టించుకోకపోవడం విడ్డూరం! రోడ్డు ప్రమాదాలను స్థానిక శ్రీనివాస కాలనీ కమిటీ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన నేటికీ ఆ సమస్యను పరిష్కరించకపోవడం ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యమా ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం ప్రజలకు అర్థం కావడం లేదు

## పిల్లల హక్కులు సంక్షేమం వారి భవిష్యత్తు ఎదుగుదలకు అవకాశాలు కల్పించడమే బాలల దినోత్సవం ముఖ్య ఉద్దేశం.

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ బాలల దినోత్సవం ముఖ్య ఉద్దేశం పిల్లలందరికీ విద్య, సంక్షేమం సరైన ఆరోగ్యం మరియు భద్రత కల్పించాల్సిన ప్రాముఖ్యతను గుర్తు చేసుకోవాలి అన్నారు. పిల్లల హక్కులు సంక్షేమం మరియు వారి భవిష్యత్తు వారి ఎదుగుదలకు అవకాశాలు కల్పించడమే బాలల దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు ఈ కార్యక్రమంలో భువనగిరి మండల ఎంపీడీవో శ్రీనివాస్ మరియు ఏపీవో ప్రధానోపాధ్యాయులు , గ్రామా సెక్రటరీ మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఆరోగ్యంగా జీవించాలంటే వ్యాయామం అవసరం:

**- లయన్స్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి**

కల్వకుర్తి నవంబర్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:-ప్రపంచ డయాబెడిస్ దినోత్సవం సందర్భంగా సమాజంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించాలంటే శారీరక శ్రమ, వ్యాయామం అవసరమని లయన్స్ డిస్టిక్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సంయుక్త ఆధ్వర్యంలో డయాబెటిక్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రోజురోజుకు డయాబెటిక్ వ్యాధి విస్తరిస్తున్నదన్నారు. నేటి సమాజంలో ఆహారపు అలవాట్లు వ్యవహార చెలి ఈ వ్యాధి వ్యాప్తికి ప్రధాన కారణమన్నారు. డయాబెటిక్ వచ్చినవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఆహార అలవాట్లను మార్చుకోవడం తోపాటు ప్రతినిత్యం వ్యాయామంతో పాటు వాకింగ్ చేయాలన్నారు. ప్రతిరోజు వాకింగ్ చేయడంతో పాటు 6 నుండి 8 గంటలపాటు నిద్రవసరమన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్యులను సంప్రదించి డయాబెటిక్ పరీక్ష చేయించుకోవాలని మహేంద్ర కుమార్ రెడ్డి కోరారు.ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని లయన్స్ డయాగ్నొస్టిక్స్ సెంటర్ లో 45 మందికి ఉచితంగా పరీక్షలు లయన్ సంపత్ కుమార్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్, ఆమనగల్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, డయాబెటిక్ క్యాం చైర్మన్ వాడకట్టు సంపత్ కుమార్ , మాజీ గవర్నర్ జూలూరు




రమేష్ బాబు,రీజియన్ కార్యదర్శి తలసానివెంకటరెడ్డి, డాక్టర్ దామోదర్ రెడ్డి,డాక్టర్ శివరాం, కల్వకుర్తి క్లబ్ కార్యదర్శి కల్మచర్ల గోపాల్, నరసింహారెడ్డి ,కల్వ మనోహర్, చంద్రశేఖర్, గుబ్బ కిషన్ ,శివ జగదీశ్వర్ , మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,మయూరి వేణు గోవింద శ్రీనివాస్, బీచని బాలకృష్ణ ,శ్రీనివాస్, కంది ప్రవీణ్ ,పాపిశెట్టి శ్రీనివాస్, రవి గౌడ్,జూలూరు వీరేష్, దారమోని గణేష్ గంధే రవి, శ్రీనివాసరెడ్డి, కొరివి వెంకటయ్య, విజయ భాస్కర్ రెడ్డి, శ్యాంబాబు, చేయూత ఫౌండేషన్ సభ్యులు, లైన్స్ క్లబ్ కల్వకుర్తి, ఆమనగల్లు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భాష్యం స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ఎల్బీనగర్ 14 నవంబర్నేటి బాలలే రేపటి పౌరులుగా ఉన్నత స్థానంలో ఉండాలంటే విద్యతో పాటు అన్ని రంగాలలో ఆసక్తి కనబరచాలని భాష్యం విద్యాసంస్థల జెడ్ఈవో అంకమ రావు రావు సూచించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం భాష్యం పాఠశాలల ఆధ్వర్యంలో చింతలకుంట లోని పల్లవి గార్డెన్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జెడ్ఈవో అంకమరావు జ్యోతి ప్రజ్వలన చేసి బాలల దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా విద్యా బోధన చేస్తూ వారిని ఆయా రంగాలలో ప్రోత్సహిస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరింపజేశాయి. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, సీఈవో చైతన్య లు విద్యార్థినీ విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యలో తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు అంకమరావు తన చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందజేశారు. భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ కె. సుజాత మాట్లాడుతూ విద్యార్థులు అందరూ తమ ప్రజ్ఞ పాటవాలతో విద్యా బోధనలు ముందుండాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాష్యం పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు

**సంస్థాన్ లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు**

సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 14( వార్త మిర్రర్): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాకుల పేల్చిన కాంగ్రెస్ జెండాలను పట్టుకుని ఆనందోత్సవాలతో వర్షం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు మందుల మందు గోల బాలకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ నుమల రేవంత్ రెడ్డి నాయకత్వంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఆశీర్వదించి జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలు బానసంచాలు కాల్చుతు హర్షం ప్రకటించడం జరిగింది. ఇది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు చూపించిన ఆదరణ మద్దతుకు నిదర్శనమని అన్నారు . ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్,సీనియర్ నాయకులు కుక్కల నరసింహ, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్,ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ డైరెక్టర్ పానుగోతు బాలు నాయక్, సీనియర్ నాయకులు సుర్వి ముత్యాలు,యూత్ కాంగ్రెస్ నాయకులు నాతి లక్ష్మణ్,అందే నరేష్ యాదవ్, రేవనపల్లి గోపాల్, సింగం కృష్ణ, అంతటి స్వామి గౌడ్ , గుత్తా



శేఖర్ రెడ్డి,గునిగంటి రాజు గౌడ్, దేవరకొండ పిచ్చయ్య,రామావత్ లాల్ సింగ్, కోర్ర గౌన్యా , అబ్బనగొని వంశీ యాదవ్, ఎండి యూసఫ్ ఖాన్, ఉప్పల రాజయ్య, నేరేడు నరసింహ, చిలువేరు పాల అంజయ్య, గొల్లూరి బిక్షంసాగర్,పెద్దగోని వెంకటయ్య,మాజీ వార్డు సభ్యులు ఎండి ముస్తఫా ఖాన్, ఎండి సాజిద్ ఖాన్, బొమ్మరబోయిన రవికుమార్, ఏపూరి శివయ్య,దుర్గం వీరయ్య,తదితరులు పాల్గొ నారు.

# ప్రగతి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**పూర్వ విద్యార్థి సుధవేణి నాగరాజు చే పాఠశాల యాజమాన్యానికి పాదపూజ**

**పదో తరగతి విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులు**

**30 మంది పేదవారికి అన్న ప్రసాదం పంపిణీ**

**వెల్ బేబీ షో, మ్యాజిక్ షో ఆకట్టింపు**

**ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతుల ప్రదానం**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 14 : జగిత్యాల జిల్లా రాయికల్‌లోని ప్రగతి పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి సుధవేణి నాగరాజు పాఠశాల యాజమాన్యానికి పాదపూజ చేసి గురువుల పట్ల గల గౌరవాన్ని చాటుకున్నారు. పాఠశాల పదో తరగతి విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తరగతులు నిర్వహించడం ఆకర్షణగా నిలిచింది. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆధ్వర్యంలో 30 మంది పేదవారికి అన్న ప్రసాదం పంపిణీ చేయగా, చిన్నారుల కోసం వెల్ బేబీ షో, అనంతరం నిర్వహించిన మ్యాజిక్ షో సందడి చేశారు. విభిన్న పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రిన్సిపాల్ బాలె శేఖర్, కరస్పాండెంట్ జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ "బాలల దినోత్సవం మా పాఠశాలలో కేవలం వేడుక మాత్రమే కాదు, పిల్లల్లో సేవాభావం, క్రమశిక్షణ, సృజనాత్మకత పెంపొందించే మంచి అవకాశం. పూర్వ విద్యార్థులు తిరిగి వచ్చి పాఠశాలకు గౌరవం చాటడం మాకు గర్వకారణం. భవిష్యత్తులో మరింత నూతన కార్యక్రమాలతో పిల్లల్లో ప్రతిభను వెలికితీయడానికి కృషి చేస్తాం" అని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

## నిర్మాణదారులు దళారులను నమ్మి మోసపోవద్దు: టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాస్

వార్త మిర్రర్, మల్కాజిగిరి:మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో నూతనంగా నిర్మించే భవన నిర్మాణాలకు జిహెచ్ఎంసి నుండి నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని మల్కాజ్గిరి సర్కిల్ డిప్యూటీ సిటీ ప్లానర్ బాల శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ భవనాలు, అదనపు ఫ్లోర్లు,గోదాములు,సెల్లార్లు, పెంట్ హౌస్ నిర్మాణాలను చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. మరి కొంతమంది ఏకంగా జిహెచ్ఎంసి అధికారులతో తాము మాట్లాడుతామని చెప్పి నిర్మాణదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఇటీవల తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. భవన నిర్మాణాలకు అనుమతులు ఉంటే జిహెచ్ఎంసి అధికారులు నిర్మాణదారుల నుండి ఎలాంటి డబ్బులు తీసుకోరని తెలిపారు. నిర్మాణదారులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణదారులు నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకొని నిర్ధాక్షిణ్యంగా కుల్చివేస్తామని స్పష్టం చేశారు. ఎవరైనా దళారులు వచ్చి మున్సిపల్ వ్యవహారాలు చూసుకుంటామని డబ్బులు వసూలు చేస్తే వెంటనే తన ఫోన్ నెంబర్ 9849907703 ఫోన్ చేసి మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. అధికారుల పేరు చెప్పి మోసాలకు పాల్పడే దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు.నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం వలన భవిష్యత్తులో భారీ నష్టాన్ని, ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని, అక్రమాలకు పాల్పడితే నిర్మాణదారుల తోపాటు దళారులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.





## నవీన్ యాదవ్ గెలుపుతో హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకుల సంబరాలు

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో అఖండ విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యర్థి నవీన్ అన్న గెలుపును పురస్కరించుకొని హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా కాలుస్తూ ప్రజలందరికీ స్వీట్లు పంచడం జరిగింది. ఈ విజయం బడుగు బలహీన వర్గాల తరఫున కాంగ్రెస్ పార్టీ విజయంఈ విజయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన దక్షతకు నిదర్శనం.ఈ విజయం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి సంక్షేమ పథకాల విజయం.ఈ విజయం సన్నబియ్యానికి ఉచిత కరెంటుకు మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యానికి పేద ప్రజలకు అందిన రేషన్ కార్డులకు ఆరోగ్యశ్రీని 10 లక్షలకు చేసిన దానికి యువతకు ఉద్యోగాలు కల్పించినందుకు ముఖ్యమంత్రి కల్పిస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు అభివృద్ధికి నిదర్శనం.జూబ్లీహిల్స్ లో విజయం సాధించిన నవీన్ యాదవ్ కి హయత్ నగర్ డివిజన్ తరఫున శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాము ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ నాయకులు మరియు బంజారానాయకులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఘన విజయం

### - జూపల్లి రాములు



కల్వకుర్తి, నవంబర్ 14

వార్త మిర్రర్ ప్రతినిధి:- జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై తమ నమ్మకాన్ని వ్యక్తం చేసి, గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రాములు అన్నారు. ఈ ఎన్నికలో ప్రజల తీర్పు ముఖ్యమైనది. ప్రజలు తమ అవసరాలను, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీని ఎంచుకుంటున్నారని అన్నారు. "ఈ పార్టీ సృష్టించుకున్న ప్రతి నిర్ణయం ప్రజల సంక్షేమం కోసం మాత్రమే. ఇప్పటికీ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి, సమాజంలో అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వమే సరైన మార్గమని విశ్వసిస్తున్నారాని ప్రజల కోరిక మేరకే, ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజా పాలనను తీసుకురావడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఈ లక్ష్యం సాధించడానికి ఒక్కో ఎన్నిక కూడా కీలకమైన దశగా ఉంది, అని ఆయన పేర్కొన్నారు.



### కిష్టంపేట అంగన్వాడీ కేంద్రం లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 14రాయికల్ మండల కిష్టంపేట అంగన్వాడి కేంద్రంలో గురు వారం బాలల దినోత్సవాన్ని అంగన్వాడీ టీచర్ లు మ్యాకల దివ్య, అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు చాచా నెహ్రూ వేషధారణ వేసి, నెహ్రూ ఔన్నత్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అని, ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి వేణుగోపాల్, ఆశా కార్యకర్తలు మద్దెల లావణ్య, అన్నపూర్ణ, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకి ధన్యవాదాలు..

### మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి నగేష్ నాయక్..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బూత్ నంబర్ 118 అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది, దీనికి మేము వేం నరేందర్ రెడ్డి , పటేల్ రమేష్ రెడ్డి మరియు స్థానిక నాయకత్వం, మాధాపూర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని ,నవీన్ యాదవ్ విజయానికి అత్యధిక ఓట్లు అందించినందుకు గర్వంగా ఉంది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ విజయానికి అండగా నిలిచిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ కేడర్ కు ప్రత్యేక ధన్యవాదాలు అని మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి.నగేష్ నాయక్ తెలిపారు.



### శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 14జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 14.11.2025, కార్తీక మాసం, శుక్ల పక్షం, శుక్రవారం దశమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, శ్రీనిజ, వసంత, నీరజ, రుచిత, రాజేశ్వరి, గంగమ్మ, యశోద, అర్చకులు శ్రీ హరి, తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల బీసీ ఎస్సీ ఎస్టీ (జాక్) అధ్యక్షునిగా ఈదుల లక్ష్మణ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 14

జగిత్యాల జిల్లా రాయికల్ మండల బీసీ ఎస్సి ఎస్టీ జాయింట్ కమిటీ (జాక్) అధ్యక్షునిగా ఒడ్డే లింగపూర్ కు చెందిన ఈదుల లక్ష్మణ్ కుమార్ ను జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మానాల కిషన్ నియమించారు. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ నవంబర్ 15న బీసీ ఆక్రోశ కామారెడ్డి మహాసభను విజయవంతం చేయాలనీ కోరారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా బీసీలు అందరు కలసికట్టుగా కృషి చేస్తూ ఎస్సి ఎస్టీలు ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. బీసీ ఎస్సి ఎస్టీ వర్గాలు అందరు కలిసినప్పుడే రాజ్యాధికారం సాధ్యం అవుతుందని అన్నారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ పదవిలో నియమించిన జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సల్లూరి రాజు గౌడ్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్, అస్రఫ్ తదితరులు పాల్గొన్నారు.



## లోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ పంటపై అవగాహన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 14 జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్లీపూర్ రైతువేదిక నందు ఉద్యాన, వ్యవసాయ, సహకార శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ ఆధ్వర్యలో రైతులకు ఆయిల్ పామ్ పంటపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. మొక్కలను 90% సబ్సిడీ పై 20 రూ./- లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200/- సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ సతీష్ ఉద్యాన విస్తరణ రాజేష్, సహకార సంఘ చెర్మెన్ రాజలింగం, వైస్ చైర్మన్ దేవయ్య, సీఈఓ ఉపేందర్, రైతులు పాల్గొన్నారు.



## యువజన సమాఖ్య డివైఎఫ్ఐ 17వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### మల్లం మహేష్ డివై ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

దేవరకొండ నవంబర్ 14 వార్త మిర్రర్ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా 17వ మహాసభలను నవంబర్ 20 21 తేదీలలో తిప్పర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు.దేవరకొండ పట్టణ కేంద్రంలో జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ.. డివైఎఫ్ఐ దేశభక్తి భావాలతో దేశ సమైక్యత సమగ్రత కోసం పాటుపడుతుంది, మా దేహం ముక్కలైన దేశం ముక్కలు కానీవం అంటూ 46 ఏళ్లుగా దేశ రక్షణకై అనేక త్యాగాలు చేసింది డివైఎఫ్ఐ. అట్లాంటి దేశభక్తి గల డివైఎఫ్ఐ సంఘం 17వ నల్గొండ జిల్లా మహాసభలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణం లో నవంబర్ 20,21 తేదీలలో తిప్పర్తి మండల కేంద్రంలో దాదాపు 400 మంది ప్రతినిధులతో మహాసభలను నిర్వహించడం జరుగుతుందనిఈ మహాసభలో భవిష్యత్తు కర్తవ్యాలను చర్చించి పోరాటాల రూపకల్పన చేయనున్నాం.ఈ మహాసభలకు యువతి,యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం




చేయాల్సిందిగా కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కమ్మంపాటి అంజి,మల్లేష్,రాజేష్,రామలింగం,జైరాం,సింహాద్రి, అనీల్, అరవింద్, అశోక్, భానుప్రకాష్, శివ,చరణ్, మహేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 26న ఛలో ఖమ్మం,బహిరంగసభ

### ఖమ్మంలో కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలు

### నవంబర్ 18న ప్రచార జాత దేవరకొండకు రాక

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి

దేవరకొండ నవంబర్ 14 వార్త మిర్రర్ :కామ్రేడ్ పల్లా పర్వత్ రెడ్డి భవన్లో జరిగిన సిపిఐ దేవరకొండ మండల సమితి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి 2025 డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలు, ఛలో ఖమ్మం,బహిరంగసభ ప్రచార జాతలో భాగంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం. బాలనర్సింహ్మా, ఎమ్మెల్సీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లికంటి సత్యం నాయకత్వాన నవంబర్ 15 నుండి 21 వరకు గద్వాల నుండి ప్రారంభమై కొత్తగూడెం వరకు నిర్వహించే ప్రచార జాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.......భారతదేశంలో 1925 డిసెంబరు 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రంకావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ మాత్రమే. బ్రిటిష్ వారి నుండి మన దేశానికి విముక్తి కొరకు వీరోచితమైన పోరాటాలు చేసింది. బ్రిటిష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురై, ఆనాడు నిషేధానికి గురి అయిన పార్టీ సిపిఐ, పార్టీ నేతల పైన కాన్పూర్, మీరుట్, పెషావర్ తదితర కుట్రకేసులు పెట్టి అనేకమంది నాయకులను జైల్లో నిర్బంధించారు. అయినప్పటికీ వెనకడుగు వేయకుండా ఈ దేశ స్వతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్రభాగాన నిలిచి అనేక త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ మాత్రమే. కార్మిక, విద్యార్థి, రైతు, మహిళా, వ్యవసాయ కార్మిక, యువజన తదితర అనేక ప్రజా సంఘాలను నిర్మించి ఆయా వర్గాల సమస్యల పరిష్కారాల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించినది ఈ శతాబ్ద కాలంలో దేశ సమైక్యత కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు, ఎన్నో త్యాగాలు, ఎంతో మంది అమరవీరుల రక్తార్పరణతో ప్రజల కోసం పోరాటాలు నిర్వహించి ఎన్నో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందు భాగాన నిలిచిన పార్టీ సిపిఐ మాత్రమే అని.హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నరహంతక నిజాంను గద్దె దించడానికి దొరల భూస్వాముల సంస్థానాదీశుల దౌర్జన్యాలు, దోపిడీ నుండి వెట్టిచాకిరి నుండి ప్రజలను విముక్తి చేయుటకై జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణత్యాగాలతో మూడువేల గ్రామాలలో భూస్వాముల, దొరల ఆగడాల నుండి



ప్రజలకు విముక్తి కల్పించి, భూమి లేని పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన మహత్తర చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో భారీ బహిరంగసభను నిర్వహిస్తున్నామని.దేశం స్వతంత్రం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిర్వహించిన పోరాటాలను త్యాగాలను నేటి యువతరానికి గుర్తుచేస్తూ నవంబర్ 15 నుండి 21 వరకు రాష్ట్రంలో మూడు ప్రచార జాతాలను నిర్వహిస్తున్నాము అని.మొదటి జాతా జోడేఘాట్ కొమురంభీం జిల్లా నుండి, రెండవ జాతా అలంపూర్- గద్వాల జిల్లా నుండి, మూడవ జాతా బాసర నిజామాబాద్ జిల్లా నుండి బస్సులతో ప్రచారకళా జాతాలను నిర్వహించడం జరుగుతుందని.ఈ జాతా తిరిగే ప్రాంతాలలో జరుగు సభలలో అన్ని వర్గాల ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొని జాతాను విజయవంతం చేయగలరని డిసెంబర్ 26వ తేదీన ఉద్యమాలకిల్ల అయిన ఖమ్మం పట్టణంలో జరిగే బహిరంగసభలో వేలాదిగా పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ఉద్యమాలు నిర్వహించు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి మద్దతు తెలుపగలరని కోరారు. ఈ సమావేశం మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, వలమల్ల ఆంజనేయులు, జూలూరి వెంకట్ రాములు,గంగిడి రాంరెడ్డి, కిన్నెర యాదయ్య, నీలా వెంకటయ్య,మండల కౌన్సిల్ సభ్యులు కొలుకుల కృష్ణయ్య, గంగల పుల్లయ్య,జక్కా మాధవరెడ్డి,ఎండి మైనొద్దీన్, శ్రీపతి భూపాల్ రెడ్డి, జూలూరు జ్యోతి బస్ తోటపల్లి నగేష్, సంకేపల్లి మోహన్ రెడ్డి,కాటం గోవర్ధన్,గంగలి పర్వతాలు, లింగంపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసి చూపుతా గత ప్రభుత్వం అభివృద్ధి కాగితాలకే పరిమితం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ నవంబర్ 14:-( వార్త మిర్రర్) గత ప్రభుత్వంలో అభివృద్ధి కాగితాలకే పరిమితమయిందని, సంవత్సరంలో అభివృద్ధి అంటే ఏంటో మేము చేసి చూపిస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డులలో 70 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పదేళ్లపాటు పదవులు ఏలిన నాయకులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాన్ని అస్తవ్యస్తంగా చేపట్టారని, కాగితాల్లో మాత్రం అభివృద్ధిని ఆకాశానికి చూపించారని ఆరోపించారు. గతంలో జరిగిన తప్పులను గుర్తించి సరి చేసేందుకు తమకు రెండేళ్లు పట్టిందన్నారు. ఎట్టకేలకు ముఖ్యమంత్రిని ఒప్పించి మిర్యాలగూడకు నిధులు శాంక్షన్ చేయించామన్నారు. సంవత్సర కాలంలో అభివృద్ధి పనులన్నీ పూర్తి చేసి మిర్యాలగూడకు నూతన శోభను తీసుకువస్తామని తెలిపారు. అన్ని వార్డులలో డ్రైనేజీలు, సిసి రోడ్లు, స్మశాన వాటికల నిర్మాణాలు పూర్తిస్థాయిలో చేపడతామన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బండి యాదగిరిరెడ్డి, ఎల్. రవినాయక్, చల్లా వెంకన్న నాగమ్మ, మునిసిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వెంకన్నలు పాల్గొన్నారు.





## భూపతిపూర్ సహకార సంఘంలో ఘనంగా 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి

72వ అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా భూపతిపూర్ సహకార సంఘ అధ్యక్షులు శ్రీ ఏనుగు ముత్యం రెడ్డి పతాక ఆవిష్కరణ చేసి సంఘ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు. సంఘ ఉపాధ్యక్షులు నాగుల మల్లయ్య, డైరెక్టర్లు నేతుల లక్ష్మీనారాయణ, కొమ్ము గంగరాజం, ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ యాచమని మహేశ్వరరావు, ఉపసర్పంచ్ అన్నవేని వేణు, రౌట్ల లక్ష్మణ్, సంఘ సభ్యులు, సంఘ కార్యదర్శి ఎల్లాల చంద్రశేఖర్, సిబ్బంది రాజేష్, రంజిత్ మరియు సభ్యులు పాల్గొన్నారు..జై సహకార. జై జై.సహకార. ...



## ఇటిక్యాల అంగన్వాడీ కేంద్రం లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 14రాయికల్ మండలం ఇటిక్యాల నాలుగవ అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు..ఈ సందర్భంగా పిల్లలకు చాచా నెహ్రూ వేషధారణ వేసి, నెహ్రూ ఔన్నత్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. పిల్లలకు సుభాష్ చంద్రబోస్, అంగన్వాడి టీచర్, ఆశా కార్యకర్త లాగా వేషధారణలు వేయించారు. బాలల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు.. అనంతరం పిల్లల కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మామిడి బుజ్జమ్మ, మండలోజి సువర్ణ, కుంట సుజాత, ఎద్దండి అనురాధ, అంతడుపుల రమ్య ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశ కార్యకర్త సుమలత మరియు ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జ్యోతి రాణి, ఉపాధ్యాయులు కవిత మరియు పిల్లల తల్లులు పాల్గొన్నారు..

## రిమాండ్ ఖైదీ పరార్..!

### - పోలీసుల గాలింపు చర్యలు



కల్వకుర్తి నవంబర్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:-విచారణ కోసమై తీసుకొచ్చిన ఖైదీ పోలీస్ స్టేషన్ నుంచి పరారైనా ఘటన కల్వకుర్తిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.... పలు దొంగతనాల కేసుల్లో నాగిరెడ్డి నిందితుడు. అంతర్ రాష్ట్ర దొంగగా పెరుగాంచిన నాగిరెడ్డి కొన్ని రోజుల క్రితం అరెస్ట్ అయ్యి అనంతపురం జిల్లా జైలు లో రిమాండ్ కాబడ్డాడు. గతంలో ఈ నిందితుడు కల్వకుర్తి పట్టణంలోని పలు కాలనీల్లో దొంగతనాలు చేశాడు. విచారణ నిమిత్తమై ఇతన్ని కల్వకుర్తి పోలీసులు రెండ్రోజుల క్రిందట తీసుకొచ్చారనీ సమాచారం. అదే క్రమంలో గురువారం రాత్రి బాత్రూం వెళ్లాలని అడగటంతో నిందితుడిని వదిలారు. అదే అదనుగా చూసుకున్న దొంగ కిటికీలోంచి దూకి పరారయ్యాడు. పోరిపోయిన ఖైదీ కోసం పోలీసులు రెండ్రోజులుగా గాలింపు చర్యలు చేపట్టారు. ఖైదీ కు సంబంధించి నేర చరిత్ర వివరాలు తెలియాల్సి ఉంది. వివరాల కోసం పోలీస్ అధికారికి కాల్ చేయగా అందుబాటులోకి రాలేదు.



## బాలలదినోత్సవంలో పిల్లలకు స్నాక్స్ పంపిణీ చేసిన సిడిపిఓ మమత

మిర్యాలగూడ నవంబర్ 14:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని సీతారాంపురం సెక్టార్ పరిధిలోని సీతారాంపురం-1, 4 అంగన్వాడీ కేంద్రాల్లో సీడీపీఓ మమత చిన్నారులతో కలిసి బాలల దినోత్సవాన్ని ఎంతో సంతోషంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ వేషధారణలతో అలంకరించుకొని వచ్చిన చిన్నారులతో ముచ్చటించి వారితో సంతోషాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా వివిధ వేషధారణలతో చక్కగా అలంకరించుకొని వచ్చిన చిన్నారులు అందరికీ స్నాక్స్ బాక్స్, బిస్కెట్ లు బహుమతిగా అందించి తమ యొక్క హర్షాన్ని వ్యక్తం చేస్తారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్. పద్మ, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్స్ విజయ, గౌస్యా, నజీమాలు పాల్గొన్నారు.అనంతరం ఆలగడప సెక్టార్ పరిధిలోని మిర్యాలగూడ మండలం ఆలగడప జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ,సీడీపీఓ మమత బాలల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ మమత మాట్లాడుతూ బాల, బాలికలు బాగా చదువుకొని అన్ని రంగాలలో రాణించాలని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి బాలబాలికలు ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు పొందాలని, న్యూట్రిషన్ ఫుడ్ గురించి, రక్తహీనత గురించి మాట్లాడారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు బాలల హక్కులు- చట్టాలు అనే అంశం పైన వ్యాసరచన పోటీ నిర్వహించి, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఎస్.రాధిక, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, పాఠశాలలు అధ్యాపకులు, అంగన్వాడీ టీచర్స్ మణెమ్మ, సైదాభి, అరుణ, పద్మ, సునిత, వనజ పాల్గొన్నారు. పట్టణంలోనే సీతారాంపురం అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవం ఘనంగా జరిపారు. చిన్నారులు వివిధ వేషదారణలతో అలరించారు. చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే బాలల దినోత్సవం గురించి వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికమైన ఆహారం అందుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ పద్మ తెలిపారు. చిన్నారులు వివిధ ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు షబానా, షాహిన్, మేహారాజ్, రాదాభాయ్ జగదీశ్వరి, సైదమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఆదర్శ పాఠశాలలు ప్రిన్సిపాల్ ఇష్టారాజ్యం

### నిరుద్యోగులకు అవకాశం కల్పించలేదంటూ ఆరోపణలు

### ప్రభుత్వ ఉపాధ్యాయుడు సతీమణికి ఔట్సోర్సింగ్ లో అవకాశం



దేవరకొండ నవంబర్ 14 వార్త మిర్రర్ దేవరకొండ ఆదర్శ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ ఆశీర్వాదం ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నారు. పాఠశాలలో మ్యాథమెటిక్స్ సబ్జెక్టు గాను అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయ రిక్రూమెంట్ సరైన పద్ధతిలో నిర్వహించకుండా లోలోపలనే లోగుట్టుగా వారి ఇష్టానుసారంగా అదే పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగ పని చేస్తున్న మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులు నాగరాజు వారి భార్యను ఔట్సోర్సింగ్ పద్ధతిలో తీసుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డెమో ఆధారంగా నిర్వహించే ఔట్సోర్సింగ్ ఉద్యోగ నియామకాన్ని పాఠశాల ప్రిన్సిపల్ మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులు వారి ఇష్టానుసారంగా నిర్వహించారని నిరుద్యోగులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వారికి నచ్చిన పద్ధతిలోనే డెమో నిర్వహించి డెమోకు హాజరైన నిరుద్యోగులను వారు బోధించే సరళి బాగోలేదంటూ విద్యార్థులు వారి బోధనకు సుముఖంగా లేరని నిరుద్యోగులకు అవకాశం కల్పించలేదు. అంతేకాకుండా నియోజకవర్గ పరిధిలోని హాజరైన నిరుద్యోగులకు అవకాశం కల్పించకుండా వేరే ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి భార్యను నియమించాలన్న ఆరోపణలు కూడా వినబడుతున్నాయి. లోగుట్టుగా జరిగిన వ్యవహారం అంతా వారిష్టానుసారంగా జరిగినట్లు అదే క్రమంలో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగినట్లు హాజరైన నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా దేవరకొండ ఆదర్శ ఉన్నత పాఠశాలలో ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్ ఆశీర్వాదం తీరుపై అనేక విమర్శలు, అంతేకాకుండా పాఠశాలలో వారి ఇష్టానుసారంగా బోధన సరళని కూడా సరిగ్గా జరపడం లేదని ఆరోపణలు కూడా వస్తున్నాయి.

# ఘనంగా అంగన్వాడీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం

దేవరకొండ నవంబర్ 14 వార్త మిర్రర్ :

దేవరకొండ మండలం గొట్టిముక్కుల గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ చిట్టెమ్మ అధ్యక్షతన బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులు చాచా నెహ్రూ మదర్ తెరిసా వేషధారణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్క విద్యార్థి దశ నుండి క్రమశిక్షణకు అలవాటు పడాలని పిల్లలకు తెలిపారు. అనంతరం పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారితో కాదు ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సరిత ఉపాధ్యాయులు బాలాజీ చంద్రశేఖర్ నరసింహారావు అంగన్వాడి ఆయాలు పద్మ అలివేలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు

దేవరకొండ నవంబర్ 14 వార్త మిర్రర్ ::దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనములో అధ్యక్షుడు ఎన్ వి టి సభ్యులతో కలిసి జవహర్ లాల్ నెహ్రూ పటానికి విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టిన మహనీయులను మరవరాదని,జవాహర్ లాల్ నెహ్రూ భారతదేశ తొలి ప్రధాని, భారత స్వాతంత్ర్య పోరాట నాయకుడు. పండిత్‌జీ గా ప్రాచుర్యం పొందిన ఈయన రచయిత, పండితుడు, చరిత్రకారుడు కూడా. భారత రాజకీయలలో శక్తివంతమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి ఈయనే మూలపురుషుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, %ఖ% పంతులాల్,బత్తుల అమర్ రాపోలు నిరంజన్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, రాజకుమార్ రెడ్డి, శేఖర్, మహేందర్, వంగూరు వెంకటేశ్వర్లు,నరసింహ, నాగరాజు, గోపి ,కిషన్, సవారి, ప్రసాద్, సురేష్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో

నేరేడు గోమ్ము నవంబర్ 14 వార్త మిర్రర్ :నేరేడు గోమ్ము మండలం పెద్ద మునిగల్ సెక్టార్ పరిధిలోనీ బచ్చాపురం గ్రామంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పై అంగన్వాడీ టీచర్ సరిత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాలు, మహిళలపై హింస, లింగ వివక్షపై, భేటీ బచావో, బేటీ పఢావో, బాల్యవివాహాలు నియంత్రణ, తల్లి బిడ్డల సంరక్షణ పై అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించాలన్నారు. ఆడపిల్ల రక్షణ, ఆడపిల్లలను చదివించడం, లింగ పక్షపాతానికి వ్యతిరేకంగా ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. బాలికల సంక్షేమ సేవల సామర్థ్యాన్ని మెరుగు పరిచే విధంగా లక్ష్యాన్ని ప్రజలకు తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్ఐఎన్ లో ఘనంగా ప్రారంభమైన ఎన్ఎస్ఐ 57వ వార్షిక సదస్సు





సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 14 ....ఐసిఎంఆర్ జాతీయ పోషకాహార సంస్థ(ఎన్ఐఎన్)లో న్యూట్రీషన్ సొసైటీ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్ఐ) 57వ వారి జోత్సవ సదస్సు తార్నాకలోని ఎన్ఐఎన్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సంవత్సరం సుపోషిత్ భారత్ ఫర్ ఏ వికసిత్ భారత్ అనే థీమ్ తో ఎన్ ఎన్ డైరెక్టర్ డాక్టర్ భారతీ కులకర్ణి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఎన్ఎస్ఐ ప్రెసిడెంట్ డాక్టర్ శరత్ గోపాలన్ పాల్గొని ముఖ్య ప్రసంగం చేశారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను సాధించడానికి పోషకాహారం ఎంతో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆరోగ్యకరమైన, బలమైన, మంచి పోషకాహారంతో కూడిన భారతదేశాన్ని తీర్చిదిద్దడానికి న్యూట్రీషన్ సైంటిస్టులు ముందుకు తీసుకెళ్లాలన్నారు. అందుకు న్యూట్రీషన్ సొసైటీ ఆఫ్ ఇండియా చేస్తున్న కృషిని, లక్ష్యాలను తెలియజేశారు. గత 50 సంవత్సరాలుగా ఐసిడిఎస్ చేస్తున్న వనితీరుపై సైంటిస్టులు విస్తృతంగా చర్చించారు. ఈ సదస్సులో ఎన్ఐఎన్ మాజీ డైరెక్టర్ డా. ఆర్. హేమలత, ఎన్ఎస్ఐ వైస్ ప్రెసిడెంట్ డా. రాజుసింగ్ చిన్నా, ఎన్ఎస్ఐ సెక్రటరీ డా. సుబ్బారావు ఎం. గవరవరపు, ఎన్ఎస్ఐఐ వైస్ ప్రెసిడెంట్ భానుప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం సదస్సు సావనీర్ ను ఆవిష్కరించారు. రెండు రోజుల పాటు జరుగుతున్న ఈ వార్షిక సదస్సులో దేశ వ్యాప్తంగా దాదాపు 1300 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఇందులో 460కి పైగా ప్రసంగాలు, పోస్టర్ ప్రజెంటేషన్లు చేశారు.



## ఘనంగా బాలల దినోత్సవం: సివి రామన్ హై స్కూల్

కల్వకుర్తి నవంబర్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలోని సి.వి.రామ హైస్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ హబీబా ఉనిసా విద్యార్థులతో ఆటల పాటలతో ఫ్యాషన్ షో ఆనందంగా ఆహ్లాదకరంగా ఉత్సాహంగా విద్యార్థులతో నిర్వహించారు, ఈ సందర్భంగా, ప్రిన్సిపల్ హబీబా ఉనీసా విద్యార్థులతో మాట్లాడుతూ, సాధారణ జ్ఞానం, చురుకుదనం, మరియు పోటీ భావనను పెంపొందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలు తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని పరీక్షలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రత్యేక బహుమతులు అందజేయడం జరిగింది. అలాగే ఆట పాటలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక అభివృద్ధి నైపుణ్యం యువతలో అక్షరాస్యత, జ్ఞాన వికాసం, మరియు విద్య పట్ల ఆసక్తి పెంచే కార్యాచరణలకు ఎల్లప్పుడూ ప్రిన్సిపల్ హబీబా వునిసా ముందుండి పనిచేస్తుందని వెల్లడించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అమృత ప్రొఫెషనల్ బ్యూటీ పార్లర్ ను ప్రారంభించిన డా. శిల్పారెడ్డిజి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 14 ... రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు డా.శిల్పరెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన అమృత ప్రొఫెషనల్ బ్యూటీ పార్లర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మల్కా ప్రకాష్, అనిత పద్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, రాష్ట్ర నాయకులు అభిషేక్ గౌడ్, రవికాంత్, యువమోర్చ నాయకులు తదితరులు పాల్గొన్నారు.